Rediffusion/Edelman

| Publication: | Eenadu | Edition: | Hyderabad |
|---|---|---|---|
| Published Date: | 10 August 2017 | Page No.: | 14 |
| | | Display: | 1/1 |

# 21న టీసీఎస్ ఐటీ క్విజ్

## 12వ తేదీ వరకు విద్యార్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**ఈనాడు, హైదరాబాద్ :** పాఠశాల విద్యార్థులకు ఐటీ పరిజ్ఞానంపై ఏటా నిర్వహించే క్విజ్ రానే వచ్చింది. హైదరాబాద్ ఎడిషన్ టీసీఎస్ ఐటీ విజ్-17 ఈనెల 21న జరగనుంది. కింగ్‌కోఠిలోని భారతీయ విద్యాభవన్‌లో ఈ పోటీలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. ఎనిమిది నుంచి 12వ తరగతి విద్యార్థులు ఇందులో పాల్గొనవచ్చు. దేశవ్యాప్తంగా 12 నగరాల్లో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. పాల్గొనే ఆసక్తి ఉన్న విద్యార్థులు తమ పాఠశాల తరఫున ఈ నెల 12వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలి. క్విజ్ కోఆర్డినేటర్, టీసీఎస్ ఐటీ విజ్, టీసీఎస్, మాదాపూర్ చిరునామాకు దరఖాస్తు పంపాలి. ఈమెయిల్ nimesh.varma@tcs.com ద్వారానూ పంపవచ్చు. అదనపు వివరాలకు 9705391007 నంబరులో సంప్రదించాలి.